క్లుప్తంగా

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



మోర్తాడ్: మోర్తాడ్‌లో నిర్వహించిన ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో విజేతగా నిలిచిన మైనార్టీ జట్టుకు, రన్నరప్ మున్నూరుకాపు జట్టుకు స్పాన్సర్‌గా వ్యవహరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గిర్మాజి గోపి మంగళవారం బహుమతులను అందించారు. కార్యక్రమంలో వెల్మ రాజు, సాత్పుతే మనోజ్, చరణ్, మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

కమ్మర్‌పల్లి: ఉప్లూర్‌లో మంగళవారం ఉగాది పండగను పురస్కరించుకొని ఓం శ్రీ మొదటి పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిందం గంగాధర్, ఉపాధ్యక్షుడిగా ద్యావరశెట్టి తిరుపతి, కార్యదర్శిగా పెంబర్తి నరేష్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా జిందం రమేష్, ద్యావరశెట్టి హన్మాండ్లను ఎన్నుకున్నారు.

వంతెన వద్ద గుంతల పూడ్చివేత



మోర్తాడ్: గాండ్లపేట్ శివారులో ఉన్న పెద్దవాగు వంతెనపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను పోలీసులు మంగళవారం పూడ్పించారు. గుంతల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తించిన ఎస్సై అనిల్ రెడ్డి గుంతలను పూడ్పించాలని నిర్ణయించారు. ఎస్సై ఆదేశాలతో ఏఎస్సై శ్రీనివాస్ తమ సిబ్బంది సహకారంతో కూలీలను నియమించి గుంతలలో సిమెంట్, కాంక్రీట్ వేయించి పూడ్పించారు. జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోయినా పోలీసులు చొరవ తీసుకోవడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆహ్వానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఈనెల 17న జరిగే సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొనాలని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్‌కు సిద్ధుల గుట్ట ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించాలని కోరారు.

కుస్తీ పోటీలు రద్దు

రెంజల్(బోధన్): పర్వదినాలలో సాంప్రదాయబద్ధంగా గ్రామాల్లో నిర్వహించే కుస్తీ పోటీలకు ఈ యేడు పోలీసులు అనుమతి నిరాకరించడంతో నిర్వాహకులు కుస్తీపోటీలను రద్దు చేశారు. పోటీల్లో తలపడేందుకు మహారాష్ట్రలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు నిరాశతో వెనుతిరిగారు. ఉగాది పండగ సందర్భంగా మంగళవారం కల్యాపూర్, బోర్గాం గ్రామాల్లో ఆనవాయితీగా వస్తున్న కుస్తీ పోటీలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. పోలీసుల అనుమతికి కోరగా వారు నిరాకరించారు. ఇటీవల హోలీ పండగ రోజున సాటాపూర్‌లో కుస్తీపోటీలను నిర్వహించగా ఎడపల్లి మండలానికి చెందిన వ్యక్తి కుస్తీ పడుతుండగా మెడకు గాయమై ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో పోటీల నిర్వహణకు పోలీసులు అనుమతివ్వలేదు.

అనుమతి తప్పనిసరి: ఎస్సై

కుస్తీపోటీలకు ఆర్‌డీవో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఎస్సై సాయన్న తెలిపారు. శిక్షణ ఉన్న మల్లయోధులు మాత్రమే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. డాక్టర్లు ధ్రువీకరణ చేసిన ఫిట్‌నెస్ వ్యక్తులు కుస్తీకి అర్హులని వివరించారు. పోలీసుల పాత్ర బందోబస్తు వరకే ఉంటుందన్నారు.

ఓటు నిర్భయంగా వేయాలి

నిజామాబాద్‌నాగారం: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరు నిర్భయంగా ఓటేయ్యాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓటును సక్రమంగా వాడుకోవాలని కోరారు. డబ్బులు, తాయిలాలకు తలొగ్గొద్దని కోరారు. సంఘ ప్రతినిధులు వేముల శేఖర్, ప్రకాష్ ఉన్నారు

ఘనంగా ఉగాది వేడుకలు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాలు జరిపించారు. వివిధ హిందూ సంస్థలు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశాయి. ఈ సందర్భంగా ఆలయాల వద్ద పురోహితులు పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. పంచాంగం వినిపించారు. – సాక్షి నెట్‌వర్క్



జానకంపేట్ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో పంచాంగం చెబుతున్న పురోహితుడు



అంబం(ఆర్)లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న బజరంగ్ దళ్ కార్యకర్తలు



ముప్కాల్‌లో పంపిణీ చేస్తున్న గ్రామపెద్దలు

కనుల పండువగా రథోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలో ఉగాది పర్వదినాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మండలంలోని గోవింద్‌పేట్ గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు. రథంతో గ్రామాల్లోని వేంకటేశ్వర ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.



బోధన్ పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో ..పండితులు సంతోష్ శర్మ



పంచాంగం వింటున్న భక్తులు



కమ్మర్‌పల్లిలో భక్త మార్కండేయ స్వామికి పూజలు చేస్తున్న పద్మశాలి కులస్తులు



కోటగిరి బసవేశ్వర ఆలయంలో ..



పెర్కిట్ సత్యనారాయణ స్వామి ఆలయంలో.. బాల్యపల్లి సుబ్బారావు గురు స్వామి



నాగంపేట్‌లో పూజలు చేస్తున్న ఈరవత్రి అనిల్



నందిపేట:పూజ చేస్తున్న మంగిరాములు మహారాజ్



రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో ..



ఎడపల్లి మండలంలోని రానాకలాన్‌లో సరస్వతి కోలా మండలి ఆధ్వర్యంలో కోలాటం



బోధన్‌లోని బొర్ర గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మోస్రా వేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



పోచంపల్లిలో పంచాంగ శ్రవణం..

సన్మానం



బోధన్: ఉగాది పురస్కరించుకుని మంగళవారం పట్టణ కేంద్రంలోని వీక్లీ మార్కెట్ రోడ్డులో గల ఆర్య సమాజ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామూహిక యజ్ఞం నిర్వహించి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఆర్య సమాజ్‌కు విశేష సేవలందించిన మంచాల లక్ష్మణ్, రాందాస్ చారిలను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఆర్య సమాజ్ ప్రతినిధి ప్రదీప్ పాల్గొన్నారు.

పెగడాపల్లిలో జడ కొప్పులాట



బోధన్‌రూరల్(బోధన్): పెగడాపల్లి గ్రామంలో జడకొప్పులాట ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉగాది పండుగ రోజున జడకొప్పులాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామస్తులంతా కోలాటం, సంగీత వాయిద్యాలు, ప్రత్యేక పాటలతో జడ కొప్పులాట ఆడారు.

జెండా ఆవిష్కరణ



బోధన్‌టౌన్(బోధన్): హిందూ వాహిని ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పండుగను పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలో నిర్వహించారు. జెండా ఆవిష్కరించి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. నేతలు పులి సాయిలు,సుంకు శేఖర్, కొలిపాక బాలరాజు ఉన్నారు.

ఎల్లమ్మ ఆలయం ప్రారంభం



ఆలయాన్ని ప్రారంభిస్తున్న వీడీసీ సభ్యులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొందాపురం ఎల్లమ్మ ఆలయాన్ని ప్రారంభించారు. వీడీసీ ఆధ్వర్యంలో ఆలయంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బండమీది జమున గంగాధర్, ఎంపీటీసీ యాల్ల రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, వీడీసీ అధ్యక్షుడు లింగా రెడ్డి, సుభాష్, మహేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఒడ్డేటమ్మ జాతర

మాక్లూర్: ఒడ్డేట్‌పల్లిలో మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకుని ఒడ్డేటమ్మ ఆలయంలో జాతర వైభవంగా జరిగింది. ముందుగా ఆలయ చైర్మన్ ఎం రవి స్వగృహం నుంచి తెచ్చిన పట్టు వస్త్రాలతో ఒడ్డేటమ్మను అలంకరించారు. ఈ సందర్భంగా శివారు గ్రామాలైన అమ్రాద్, మదన్‌పల్లి, అమ్రాద్‌తండా, ముత్యంపల్లి, కేశాపూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు చింతల మోహన్, ప్రవీణ్, రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీటిపై రాకపోకలు సాగించాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గాల్లో ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పట్టణంలోని జిరాయత్‌నగర్ రోడ్డు, రంగాచారి నుంచి హౌసింగ్‌బోర్డు వెళ్లే దారి మరీ దారుణంగా ఉంది. రంగాచారి నుంచి హౌసింగ్‌బోర్డు, జిరాయత్‌నగర్‌లోని మజీద్ పక్కన గత ఎన్నికల్లో సమయంలో రోడ్డును తవ్వి కంకర వేశారు. ఎన్నికల కోడ్ రావడంతో అధికారులు పనులు ఆపేశారు. కానీ ఆ తరువాత పనులు చేయడం మర్చిపోయారు. కూరగాయల మార్కెట్ నుంచి జిరాయత్ నగర్‌కు వెళ్లేదారి సైతం పూర్తిగా ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనాలు పాడై పోతున్నాయి. ఈ గుంతల రహదారి గుండా వెళ్లాలంటే ఆటోడ్రైవర్లు చార్జీలు ఎక్కువగా తీసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

- ఉత్సవాల కోసం హరితహారం చెట్ల తొలగింపు
- పట్టించుకునే వారే కరువు



నాగంపేట్‌లో ఆలయం వద్ద నరికి వేసిన చెట్లు

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయం రోడ్డు పక్కన హరితహారంలో పెంచిన చెట్లను నరికి కింద పడేశారు. ప్రతి సంవత్సరం ఉగాదికి ఉత్సవాలను ఇక్కడ నిర్వహిస్తారు. ఉత్సవాల పేరు చెప్పి పెద్ద పెద్ద చెట్లను నేల మట్టం చేయడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఉత్సవాల పేరుతో, పంట భూముల్లో నీడ వస్తుందని, విద్యుత్ తీగలకు తగులుతున్నాయంటూ నరికేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం సొమ్ముతో పెంచిన మొక్కలు చెట్లుగా ఎదిగిన తరువాత నరికి వేయడంపై వన్య ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ కూలీలతో మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తేనే చెట్లుగా ఎదుగుతున్నాయి. ఇలా నరికితే కూడ చర్యలు లేకుంటే ఎందుకు ప్రభుత్వ సొమ్ముతో పెంచుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్లను తగుల బెడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చెట్లను నరకకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రామాలయ నిర్మాణానికి చేయూత

వర్ని: జలాల్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయానికి మంగళవారం జలాల్పూర్ తాజా మాజీ సర్పంచ్ అనిత వెంకట్ గౌడ్ రూ.లక్ష 25 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న వెంకట్ గౌడ్ →



వడగళ్లతో నష్టపోయిన పంటల పరిశీలన



పొతంగల్ మండలం టాక్లీ శివారులో వరిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు



వరిని పరిశీలిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి

అకాల వర్షం కారణంగా వర్ని, రుద్రూర్, పొతంగల్ తదితర మండలాల్లో దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పరిశీలించారు. రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయాధికారులు పంట నష్టం వివరాలను సేకరించారు. – సాక్షి నెట్‌వర్క్



పంటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే యెండల



లక్ష్మీసాగర్ తండాలో వర్ని ఏవో నగేశ్‌రెడ్డి

రసవత్తరంగా కుస్తీ పోటీలు



కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌లో తలపడుతున్న మల్లయోధులు

రుద్రూర్: కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌లో మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ప్రతి ఏడాది గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. రూ. 10 నుంచి ప్రారంభమైన పోటీలు రూ.వెయ్యి వరకు కొనసాగాయి. పోటీల్లో పాల్గొన డానికి సమీప గ్రామాల నుంచి కుస్తీ వీరులు తరలి వచ్చారు. గ్రామ పెద్దలు మిర్జాపూర్ చిన్న సాయన్న, పుల్కంటి కిష్టయ్య, మల్లెపూల సాయగౌడ్, ఉషం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బేస్ బాల్ క్రీడా పరికరాల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ డివిజన్‌లోని వివిధ పాఠశాలల పీఈటీలకు బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్ మధుసూదన్ రెడ్డి మంగళవారం రూ.12 వేల విలువ గల బేస్ బాల్ క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులను రాష్ట స్థాయి క్రీడల్లో రాణించే విధంగా కృషి చేయాలని పీఈటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్కంటి గంగా మోహన్, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, పీఈటీలు చిప్ప నవీన్, దండు అనిల్, ధర్మపురి గంగాధర్, నరేష్, అనిల్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు) – 11.20, 4.45, 10.10; భరతనాట్యం – 2.00, 7.25
- స్క్రీన్-2 – టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.20, 1.20, 4.20, 7.20, 10.20
- స్క్రీన్-3 – ది ఫ్యామిలీ స్టార్(తెలుగు) – 11.25, 2.50, 6.15, 9.40
- స్క్రీన్-4 – ది ఫ్యామిలీ స్టార్(తెలుగు) – 11.25, 2.50, 6.15, 9.40